www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 26 | అక్టోబర్ | 2026
పేజీలు : 8

ఏదులాపురాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తాం



- ఇప్పటికే రూ.75.50కోట్ల నిధులు మంజూరు చేయించా..
- ఎల్‌నినో నేపథ్యంలో రైతులు, ప్రజలు నీటి పొదుపుపై అప్రమత్తంగా ఉండాలి
- అభివృద్ధి పనుల శంకుస్థాపనలో మంత్రి పొంగులేటి

2 లో

కృత్రిమ కొరతతోనే బియ్యం ధరలకు రెక్కలు..!







ప్రజాపక్షం/ ఖమ్మం : రానున్న కరువుకు ప్రజలు ఇప్పుడే మూల్యం చెల్లించాల్సి వస్తుంది. ప్రభుత్వ వర్గాలు ఏడాది పాటు ఆహార ధాన్యాలకు ఎటువంటి ఢోకా లేదని భరోసా ఇస్తుంటే ఇప్పుడే బియ్యం కొరత ఎలా వచ్చిందన్న దానికి అధికార యంత్రాంగమే సమాధానం చెప్పాల్సి ఉంది. కృత్రిమ కొరత సృష్టించి అందిన కాడికి ప్రజలను దోచుకుంటుంటే అధికార యంత్రాంగం నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తుంది. గోదాముల్లో పంట నిల్వ చేయలేనంత ధాన్యం దిగుబడి వచ్చిందని అధికార యంత్రాంగం ప్రకటనలు గుప్పించిన విషయం ప్రజలు ఇంకా మరిచిపోలేదు. ఇది జరిగి నాలుగైదు నెలలు గడవక ముందే ఇంతటి

మిగతా 2లో..

- మిల్లర్ల మాయాజాలం సుప్తావస్థలో పౌర సరఫరాల శాఖ
- దాడులు చేస్తున్న విజిలెన్స్.. ముందస్తు బెయిల్‌తో వ్యాపారులు

పైకి పారదర్శకత..
లోపల పైసలు వసూళ్లు..!



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఆర్టీఓ కార్యాలయాల్లో పారదర్శకతను పెంపొందించి, అవినీతికి అడ్డుకట్ట వేయడంతో పాటు ప్రజలకు సులభంగా ఆన్‌లైన్ విధానాన్ని అమల్లోకి ప్రభుత్వం తీసుకువచ్చింది. కానీ ఖమ్మం రవాణాశాఖ జిల్లా కార్యాలయంలో మాత్రం ఆన్‌లైన్ సేవల మాటున ఆఫ్‌లైన్ వసూళ్ల వ్యవహారాలు కొనసాగతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైకి ఏజెంట్ల వ్యవస్థకు కార్యాలయంలో చోటు లేదని చెబుతున్నప్పటికీ, లోపల మాత్రం వివిధ పనుల పేరుతో అదనపు డబ్బులు వసూళ్లు చేస్తున్నారనే

మిగతా 2లో..

- రెగ్యులర్ డీటీఓ వచ్చినా ఎంట్రీలో పేరు నమోదు తప్ప అంతా షరామామూలే..
- తొమ్మిది మంది రవాణా తనిఖీ అధికారులకు నెలవారీ మామూళ్లు?
- ఓ సీనియర్ ఎంవీఐకి అదనంగా రూ.500 ఎక్కువ
- మంత్రులకు చేరిన నెలవారీ మామూళ్ల బాగోతం

గోదావరి జలాలతో
తాగునీటి అవసరాలు తీర్చడమే లక్ష్యం





ప్రజాపక్షం/మణుగూరు/అశ్వాపురం : ఎల్‌నినో ప్రభావంతో రానున్న కాలంలో ఏర్పడే వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, రానున్న వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఆదివారం అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి గ్రామ పరిధిలోని దుమ్ముగూడెం ఆనకట్టను భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, సంబంధిత ఇంజినీరింగ్ శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఆనకట్టపై

మిగతా 2లో..

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- దుమ్ముగూడెం ఆనకట్టపై ఒక టీఎంసీ నీటి నిల్వకు చర్యలు
- ఇసుక బస్తాల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలి
- ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి పొదుపుపై ప్రజలకు పిలుపు
- నీటి లభ్యతకు అనుగుణంగా రబీ పంటలు సాగు చేయాలి

కృత్రిమ కొరతతోనే బియ్యం ధరలకు రెక్కలు..!

(మొదటిపేజీ తరువాయి)



కొరత ఎలా వచ్చిందో కానీ కేజీ రూ. 100కు చేరువైన బియ్యాన్ని కొనలేక సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల ఉదాసీనత, వ్యాపారులు, మిల్లర్ల మాయాజాలమే ఈ పరిస్థితికి కారణమవుతుంది. మిల్లర్ల దోపిడీకి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అధికార యంత్రాంగం సహకరిస్తుందన్నది వాస్తవం. మామూళ్ల మత్తులో జోగుతున్న పౌర సరఫరాల శాఖ అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. గతంలో ఒక అధికారి అవినీతి అధికారులకు పట్టుబడిన ఆ శాఖాధికారుల్లో పెద్దగా మార్పు వచ్చినట్లు కనిపించడం లేదు. కోట్లు సంపాదించిన ఆ అధికారి బాటలోనే మరికొందరు నడుస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి రైసు మిల్లులకు ధాన్యం కేటాయించడం మిల్లర్లపై సరైన సమయంలో చర్యలు తీసుకోకపోవడం, బియ్యానికి సంబంధించి బ్లాక్ మార్కెట్‌ను అరికట్టలేకపోవడంతో పౌర సరఫరాల శాఖ వైఫల్యం ప్రజలకు శాపంగా మారింది.

నిబంధనలకు తూట్లు ...

లేవి కొరకు రైసు మిల్లులకు ధాన్యం కేటాయింపులో నిబంధనలకు అధికారులు తూట్లు పొడుస్తున్నారు. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యం ఏళ్ల తరబడి ఇవ్వకపోయినా అధికారులు పట్టించుకోకపోవడం చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు దాడులు చేసి కేసులు నమోదు చేయడం మిల్లర్లు ముందస్తు బెయిల్ తెచ్చుకుని యథేచ్ఛగా వ్యాపారాలు తిరిగి కొనసాగిస్తుండడం అలవాటుగా మారిపోయింది. కూసుమంచి మండలంలో నిర్మాణంలో ఉన్న రైసుమిల్లుకు యాసంగిలో లేవి ధాన్యం కేటాయించారు. మిల్లు నిర్మాణం కాకముందే ధాన్యం కేటాయింపు చర్చనీయాంశమైంది. నేలకొండపల్లి మండలంలో ఓ రైసుమిల్లును ఓ వ్యాపారి అద్దెకు తీసుకుని నడిపిస్తుండగా ఆయనకు ధాన్యం కేటాయింపు దొడ్డి దారిన జరిగిందని అప్పట్లోనే ఆరోపణలు వచ్చాయి. అయినా అధికారులు స్పందించక పోవడంతో ఇప్పుడు రూ. 8.25 కోట్ల విలువైన బియ్యం బకాయి ఉన్నట్లు అధికారులు కేసు నమోదు చేశారు. కేసు నమోదు తర్వాత కూడా అటు పోలీసులు, ఇటు సివిల్ సప్లయ్ అధికారులు సకాలంలో స్పందించకపోవడంతో వ్యాపారి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నట్లు సమాచారం. విజిలెన్స్ దాడుల తర్వాత కూడా పౌర సరఫరాల శాఖ పరోక్ష సహకారంతోనే వ్యాపారులకు వెసులుబాటు లభిస్తుందన్న ఆరోపణలు వినపడుతున్నాయి. పౌర సరఫరాల శాఖ బియ్యం అక్రమ రవాణాపైన, అక్రమ నిల్వల పైన ఉదాసీనంగా వ్యవహరిస్తుంది. నిబంధనలకు వ్యతిరేకంగా నిల్వలు చేస్తున్నా, ఎగుమతులు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. సెంచరీకి చేరువైన కేజీ బియ్యం ధరతో సామాన్యులు ఇబ్బందులు పడుతుండగా అసలే కష్టపడి ధాన్యం పండించిన రైతుకు కూడా ఒరిగింది ఏమి లేదు. రైతు, వినియోగదారుని మధ్యలో దళారులు కోట్లు దండుకుంటున్నారు. మిల్లర్ల మాయాజాలాన్ని అరికట్టడంతో పాటు బ్లాక్ మార్కెట్‌పై సత్వర కఠిన చర్యలు తీసుకోకపోతే సామాన్యులు మరిన్ని ఇబ్బందులు పడే అవకాశం ఉంది.

రైతుకు భారీ ఊరటే కానీ...

ఎల్‌నినో ప్రభావం తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతుకు భారీ ఊరట లభిస్తుంది. మునుపెన్నడు లేనివిధంగా ధాన్యానికి రికార్డు ధర లభిస్తుంది. బియ్యం ధర కేజీ రూ.100కు చేరువ కాగా ధాన్యం క్వింటా ఐదువేలకు చేరువవుతుంది. గతంలో ధాన్యం పండించి కొనుగోలు చేయండి మహాప్రభో అన్న స్పందన లేదు కానీ ఇప్పుడు పచ్చి ధాన్యాన్నే మంచి ధర చెల్లించి ఎగబడి కొనుగోళ్లు జరుపుతున్నారు. మంచి ధర లభించడం రైతుకు ఊరటే కానీ ఇది భవిష్యత్తులో ప్రమాదానికి కారణమవుతుంది. వ్యాపారులు కరువు నేపథ్యంలో ధాన్యాన్ని కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్‌కు తరలించడంతో విపరీతమైన బియ్యం కొరత ఏర్పడుతుంది. ఇప్పటికే కృత్రిమ కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. నిత్యావసర వస్తువులను ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యతతో పాటు ధరలను నియంత్రించాల్సిన బాధ్యత కూడా ఈ ప్రభుత్వంపై ఉంది. రైసుమిల్లర్ల మాయాజాలానికి సంబంధించి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించాల్సిన అవసరం ఉంది.

ఏదులాపురాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తాం



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ ప్రతినిధి: ఏదులాపురంమున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మంరూరల్ మండలంలోని ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రూ. 38కోట్లతో మద్దులపల్లి నుంచి గొల్లగూడెం రోడ్డు వరకు చేపట్టనున్న నాలుగు లైన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్, డివైడర్, సీసీడైనల నిర్మాణ పనులతో పాటు రూ. 1కోటి వ్యయంతో చేపట్టిన జంక్షన్ల అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ...మద్దులపల్లి నుంచి గొల్లగూడెం నాలుగు లైన్ల రహదారి నిర్మాణం పూర్తయితే ఏదులాపురం ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలో ఇప్పటికే ప్రభుత్వం రూ.75.50కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఏదులాపురాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే సూమారు రూ.100కోట్ల విలువైన అభివృద్ధి పనులకు కేటాయింపులు జరిగాయని, రహదారులు, డ్రైనేజీలు, జంక్షన్ల అభివృద్ధి తదితర మౌళిక సదుపాయాలను మెరుగుపరిచి పట్టణ ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు. సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడుతోందని తెలిపారు. రానున్న రోజుల్లో నీటి లభ్యతపై అనిశ్చితి నెలకొనే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అని, వైస్ ఛైర్మన్ తమ్మినేని నవీన్, కమీషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమీటీ చైర్మన్ బైరు హరినాథ్‌బాబు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిషోర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలాలతో తాగునీటి అవసరాలు తీర్చడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)



ఇసుక బస్తాలతో నీటిని నిల్వ చేసేందుకు చేపడుతున్న పనులను పరిశీలించిన మంత్రి, పనుల పురోగతి, గోదావరి నీటి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అమ్మగారిపల్లి నుంచి దుమ్ముగూడెం వరకు పడవలో ప్రయాణిస్తూ ఆనకట్ట పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దుమ్ముగూడెం వైపు ఆనకట్టపై ఇసుక బస్తాలతో చేపడుతున్న పనులను మరింత వేగవంతం చేయాలని, అవసరమైతే అదనపు కార్మికులను నియమించి, పడవలను పెంచి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ శాస్త్రవేత్తలు వ్యక్తం చేస్తున్న అంచనాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వాతావరణ మార్పులు వ్యవసాయం, విద్యుత్ ఉత్పత్తి, పారిశ్రామిక రంగం, ప్రజారోగ్యం, పశుసంపదపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలను భయాందోళనలకు గురిచేయడం తమ ఉద్దేశం కాదని, రానున్న పరిస్థితులను ముందుగానే అర్థం చేసుకుని నష్టాలను నివారించేందుకు ప్రజల్లో అవగాహన, ఆత్మస్థైర్యం పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ ఏడాది వర్షపాతం లోటు, నదులు, వాగులు, వంకల్లో తగ్గిన నీటి ప్రవాహాలు, రిజర్వాయర్లలో పరిమిత నీటి నిల్వల కారణంగా భూగర్భ జలాలపై ఒత్తిడి పెరుగుతోందని మంత్రి పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న ప్రతి నీటి బొట్టును జాగ్రత్తగా వినియోగించుకోవాలని, నీటి వృథాను నివారించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సాధారణంగా వేసవిలో గోదావరిలో నీటి ప్రవాహం తగ్గిపోయే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే నీటిని నిల్వ చేయడం అవసరమని తెలిపారు. ఆనకట్టపై ఇసుక బస్తాల ఏర్పాటు పనులను వేగవంతం చేసేందుకు రోజుకు 10 వేల నుంచి 15 వేల బస్తాలను ఏర్పాటు చేసేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. వాతావరణ శాఖ వర్ష సూచనలను పరిగణనలోకి తీసుకుంటూ గోదావరి ప్రవాహంలో వచ్చే మార్పులకు అనుగుణంగా పనులు నిర్వహించాలని, ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురిసి ప్రవాహం పెరిగినప్పటికీ చేపట్టిన పనులకు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి పథకాలు నిరంతరాయంగా కొనసాగాలంటే నీటి నిల్వలను కాపాడుకోవడం అత్యంత అవసరమని మంత్రి స్పష్టం చేశారు. వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావం పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు రబీ సాగులో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రస్తుత సీజన్‌లో అందుబాటులో ఉన్న గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ సాగులో ఉన్న పంటలను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా సాగర్ ఆయకట్టుకు నీటిని అందించడంతో పాటు వైరా, లంకసాగర్ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తుమ్మల చెరువు, సింగభూపాలెం, అన్నదైవం, మూకమామిడి వంటి చెరువులను నింపడం ద్వారా భూగర్భ జలాల పెంపు, పశువులకు నీటి లభ్యత, రైతుల సాగు అవసరాలకు ప్రయోజనం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దుమ్ముగూడెం ఆనకట్టపై ఒక టీఎంసీ నీటిని నిల్వ చేసే లక్ష్యాన్ని సాధించేందుకు సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ శాఖ ఎస్ ఈ, అమ్మ గారి పల్లి సర్పంచ్ కవిత, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పైకి పారదర్శకత..లోపల పైసలు వసూళ్లు..!

(మొదటిపేజీ తరువాయి)

విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు ఇన్‌చార్జ్ అధికారుల ఆధ్వర్యంలో సాగిన కార్యాలయానికి తాజాగా రెగ్యూలర్ డీటీఓ వచ్చినా పరిస్థితిలో మార్పు లేకపోగా మామూళ్ల పర్వం పెరిగిపోయిందనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో తొమ్మిది మంది రవాణ తనిఖీ అధికారులకు అందుతున్న నెలవారి మామూళ్లపై మంత్రుల దృష్టికి బాధితులు తీసుకువెళ్లినట్లు సమాచారం.

ప్రతి ఫైలుకు పైసలు వసూళ్లు..

డ్రైవింగ్ లైసెన్సుల నుంచి బ్రేక్, పర్మిట్లు, ఇతర రవాణా శాఖ పత్రాల వరకు కార్యాలయం ద్వారా పూర్తికావాల్సిన పనుల్లో అదనపు చెల్లింపులు చేయాల్సి వస్తోందనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఆన్‌లైన్ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినప్పటికీ, కార్యాలయంలో పనులు సజావుగా పూర్తి చేసుకోవడానికి అదనపు డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒక వైపు ఏజెంట్ల వ్యవస్థను కార్యాలయంలోకి అనుమతించడం లేదని, పారదర్శకంగా సేవలు అందిస్తున్నామని చెబుతుండగా మరోవైపు వివిధ ఫైళ్ల పరిష్కారానికి సంబంధించి వసూళ్ల ఆరోపణలు వినిపించడం అనేక ప్రశ్నలకు తావిస్తోంది. ఆన్‌లైన్ విధానం అమల్లో ఉన్నప్పుడు కూడా అదనపు చెల్లింపుల అవసరం ఎందుకు వస్తోంది? నిర్ణీత ప్రభుత్వ రుసుములతోనే పనులు పూర్తవుతున్నాయా? మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రజలు నేరుగా సేవలు పొందగలుగుతున్నారా? అనే అంశాలపై దృష్టి పెడితే నాణేనికి ఒక వైపులాగానే అన్న చందంగా పరిస్థితి ఉంది.

రెగ్యులర్ డీటీఓ వచ్చినా మారని పరిస్థితి..

ఇప్పటివరకు రెగ్యులర్ డీటీఓ లేకుండా సీనియర్ ఎంవీఐలు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు నిర్వహించిన పరిస్థితి ఉండేది. తాజాగా రెగ్యులర్ డీటీఓ రావడంతో కార్యాలయ నిర్వహణలో మార్పులు వస్తాయని, సేవలు మరింత పారదర్శకంగా అందుతాయని ప్రజలు వినియోగదారులు ఆశించారు. అయితే ప్రస్తుతం కూడా వసూళ్లకు సంబంధించిన ఆరోపణలు వినిపిస్తుండటంతో కొత్త అధికారి రాకతో పరిస్థితుల్లో ఎంతవరకు మార్పు వచ్చిందనే చర్చ మొదలైంది. అధికారి మారిన, బాధ్యతలు మారినా కార్యాలయంలో పారదర్శకత కనిపించకపోతే మార్పుల ప్రయోజనం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అలాగే ప్రస్తుతం ఉన్న ఓ జిల్లా అధికారికి గతంలో జిల్లా అధికారిగా పని చేసి ఇప్పుడు ఓ సీనియర్ తనిఖీ అధికారిగా వ్యవహరిస్తున్న సార్‌వారి డ్రైవరే వసూళ్లకు సహాయకుడిగా పెట్టుకున్నట్లు సమాచారం.

తొమ్మిది మందికి నెలవారీ మామూళ్లా?

రవాణాశాఖ కార్యాలయంలో తొమ్మిదిమంది రవాణా తనిఖీ అధికారులకు నెలవారీ మామూళ్ల వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు మరింత చర్చకు దారితీస్తున్నాయి. ఇందులో ఓ సీనియర్ రవాణా తనిఖీ అధికారికి మిగిలిన వారితో పోలిస్తే అదనంగా రూ.500చెల్లిస్తున్నారనే నెలవారి ఇచ్చే వారే వాపోతుండటం వసూళ్ల పర్వానికి అద్దం పడుతోంది.ఈ భాగోతాలను బాధితులు మంత్రుల దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లు సమాచారం.

ఇందులో ప్రధానమైన అంశం సాధారణంగా మంత్రులు, ఉన్నతాధికారులకు విధుల నిర్వహణలో సహకరించేందుకు సిబ్బంది సహాయకులుగా ఉంటారు. అయితే రవాణాశాఖ కార్యాలయంలోనూ ఆఫీస్ సెక్షన్‌లోని అధికారులు మొదలుకొని, జిల్లా ఉన్నత స్థాయి అధికారుల నుంచి రవాణా తనిఖీ అధికారుల వరకు ప్రైవేట్‌గా వ్యక్తిగత సహాయకులేందుకనేది విడ్డూరంగా ఉంది. ఒక వేళ అధికారిక విధులకు సంబంధం లేని వ్యక్తుల ద్వారా వసూళ్ల జరుగుతున్నాయనే ఆరోపణల్లో వాస్తవం ఉంటే. అది మరింత తీవ్రమైన అంశంగా మారుతుంది. ఈ వ్యవహారాలపై శాఖాపరమైన విచారణ చేపట్టాలనే వాదన సైతం వినిపిస్తుంది.

గేటు వద్ద నెంబర్ల నమోదుపై భిన్న ప్రశ్నలు..

కార్యాలయంలోకి వచ్చే వారి వివరాలు, వాహన నెంబర్ల నమోదు చేసి లోపలికి పంపిచే విధానం కేవలం ఇక్కడ మాత్రమే అనధికారిక ఆదేశాలతో అమల్లో నడుస్తుంది. ఒక వేళ కార్యాలయ నిర్వహణ, భద్రత కోసం కొన్ని నియమాలు ఉండటం సహజమే. ఆ విధానాలు ప్రజలకు సౌకర్యం కల్పించేలా ఉండాలి తప్ప అనవసర ఇబ్బందులకు కారణం కాకూడదు. కానీ ఈ విధానంపై కార్యాలయానికి వచ్చే కొందరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. అపార్ట్‌మెంట్ల వద్ద సెక్యూరిటీగార్డులు అనుసరించే తరహాలో ప్రజల వివరాలు నమోదు చేసి లోపలికి పంపిచే పరిస్థితి ప్రభుత్వ కార్యాలయంలో ఎందుకు అవసరమవుతోందని వారు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికైతే ఈ విధానం ఆఫీస్‌లో ఎప్పుడు లేదు. ఒక వేళ ప్రభుత్వం విధించిందా అంటే కాదు. మరి ఎవరి కోసం ఎందుకోసం అంటే నో కామెంట్ అనేలా ఉంది. కానీ అవినీతి రారాజుగా పెరుపొందిన శాఖలో పారదర్శకతకు తీలోదకాలిచ్చిన తర్వాత ఈ చర్యలపై కొత్త కొత్త చమత్కారాలు వినిపిస్తున్నాయి. అయితే గేటు వద్ద వివరాల నమోదు వెనుక ఉన్న అధికారిక ఉద్దేశం ఏమిటి? కార్యాలయ భద్రత కోసమేనా? లేక ఇతర కారణాలున్నాయా? అనే అంశాన్ని అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది. ఇలా చేయడం వలన ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన కార్యాలయంలో అమలు చేసే ప్రతి విధానం పారదర్శకంగా సమంజసంగా ఉండటం అవసరం అనే బాధ్యతకు గుర్తింపుగా నిలుస్తోంది.

మూడు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు



-రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
-కలెక్టర్ దివాకర టిఎస్

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. భారత వాతావరణ శాఖ (ఐ ఎండి) నివేదికల ప్రకారం ఈనెల 27న జిల్లాలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందన్నారు. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా అక్టోబర్ 28న జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని, గంటకు 50 నుంచి 60 కిలో మీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని వాతావ రణ శాఖ హెచ్చరించిందన్నారు. 29న కూడా 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తూ ఉరుములు, మెరుపులతో వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. వర్షాల తీవ్రత దృష్ట్యా రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో ప్రజలు ఎవరు బహిరంగ ప్రదేశాల్లో తిరగవద్దని, చెట్ల క్రింద, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో నిలబడవద్దని సూచించారు. జిల్లా లోని అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ తగిన నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగం వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.

ముగిసిన ఏషియన్ పీజీపీఆర్ మహాసభలు

-సేంద్రియ సాగుతోనే నేలల పరిరక్షణ
-నల్లమలకు జీవితకాల సాఫల్య పురస్కారం



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : గోవాలో నిర్వహించిన ఏషియన్ పీజీ పీఆర్ (ప్లాంట్ గ్రోత్ ప్రమోటింగ్ రైజో బ్యాక్టీరియా) అంతర్జాతీయ మహాసభలు ఆదివారం ముగిశాయి. మూడు రోజుల పాటు జరిగిన ఈ సదస్సును గోవా ముఖ్యమంత్రి డా।। ప్రమోద్ సావంత్ ప్రారంభిం చారు. ఈ సదస్సులో వివిధ దేశాలతో పాటు భారతదేశంలోని పలు ప్రాంతాల నుంచి 462 మంది వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతు నాయ కులు పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 16 మంది రైతు ప్రతి నిధులు హాజరయ్యారు. రసాయనాలు, పురుగుమందుల మితిమీరిన వాడకంతోనే నేలలో సేంద్రియ కార్బన్ తగ్గి పంటల దిగుబడి తగ్గిపో తుందని పలువురు శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది పర్యావ రణానికే కాకుండా ప్రజల ఆరోగ్యానికి పెను ముప్పుగా మారుతుంద న్నారు. ఈ సంక్షోభాన్ని అధిగమించడానికి సేంద్రియ వ్యవసాయమే ఏకైక మార్గమని, దేశంలో రెండో హరిత విప్లవాన్ని ప్రారంభించే దిశగా ప్రభుత్వాలు, శాస్త్రవేత్తలు, రైతులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపుని చ్చారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మొక్కల్లో రోగ నిరోధక శక్తిని పెంపొందించే రైజో బ్యాక్టీరియా ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, బయోఫెర్టిలైజర్లు, బయో ఫెస్టిసైడ్స్‌ను అందుబా టులోకి తెచ్చి పరిశోధనలపై ఈ మహాసభలో విస్తృతంగా చర్చించారు. భవిష్యత్తులో ఈ పరిశోధనలను మరింత వేగవంతం చేయాలని సభ తీర్మానించింది.

నల్లమల వెంకటేశ్వరరావుకు ఘన సత్కారం :

ముగింపు కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన పలువురు శాస్త్రవేత్త లకు అవార్డులు అందజేశారు. అదేవిధంగా గత రెండు దశాబ్దాలుగా దక్షిణాది రాష్ట్రాల్లో రైతు సంక్షేమం కోసం విశేష సేవలు అందిస్తున్న తెలంగాణ రైతు నాయకుడు, అగ్రి హార్టికల్చర్ సొసైటీ ముఖ్య సలహా దారు నల్లమల వెంకటేశ్వరరావుకు జీవితకాల సాఫల్య పురస్కారం లభించింది. ఏషియన్ పీజీపీఆర్ సొసైటీ ఛైర్మన్ డా।। ఎంఎస్ రెడ్డి చేతుల మీదుగా నల్లమల వెంకటేశ్వరరావు ఈ అవార్డును అందుకు న్నారు.

సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోనే గ్రామీణ వైద్యులకు సంపూర్ణ భద్రత



గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం
ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పిట్టల

ప్రజాపక్షం/ముదిగొండ: మారుమూల ప్రాంతాలలో పనిచేస్తున్న గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించేందుకే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం స్థాపించారని, సంఘం ఆధ్వర్యంలోనే ఆర్ఎంపీలకు సంపూర్ణ భద్రత ఉంటుందని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని వనంవారి కిష్టాపురంలో ఆదివారం ముది గొండ మండల ఏడో మహాసభ జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులకు పారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణకై బడ్జెట్ విడుదల చేసి కొంతమందికి జిల్లాల వారీగా శిక్షణిచ్చారని ఇంతలోనే ఆయన అకాల మరణంలో శిక్షణ మధ్యలోనే ఆగిపోయిందన్నారు. నాటి నుంచి నేటి వరకు ప్రభు త్వాలు మారుతున్నాయిగానీ గ్రామీణ వైద్యుల శిక్షణ పూర్తి చేసి సర్టిఫి కెట్లు అందజేయకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్ఎంపీలకు పూర్తిస్థాయి శిక్ష ణిచ్చి సర్టిఫికెట్లు అందజేసి ఆదుకోవాలని కోరారు. గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులు కేవలం ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని, నిబంధనలను అతిక్రమించి ఎలాంటి అత్యవసర కేసులు చేయొద్దని అన్నారు. అత్యవ సర సమయంలో ప్రాథమిక వైద్యం అందించి తక్షణం సంబంధిత క్వాలిఫైడ్ వైద్యుల వద్దకు పంపాలని సూచించారు. అనంతరం సంఘం మండల అధ్యక్షులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నెమలికొండ మణికుమార్, నారపోగు సుదర్శన్, జిల్లా సహాయ కార్యదర్శి పెద్ద భాస్కర్, వట్టికూటి ఉపేందర్, ముది గొండ మండల అధ్యక్ష, కార్యదర్శులు నేరెళ్ల నర్సింహారావు, కాంచాని శ్రీనివాస్ యాదవ్, నాయకులు అప్పారావు, వెంకట నరసయ్య, వర్ధన్ రాజు, పి.మోహన్‌రావు, నాగేశ్వరరావు, పి.రాజశేఖర్, వెంకటేశ్వర రావు, షేక్ సొందు సాహెబ్, మహమ్మద్ ఖలీల్ పాల్గొన్నారు.

పేదలకు ఉచిత బట్టల వితరణ



ప్రజాపక్షం/మధిరः మధిర ఆశామిత్ర లంకా కొండయ్య బృందం, ఆదివారం ఉదయం స్థానిక ఆజాద్ రోడ్డులో సేకరించిన అదనపు దుస్తులు మరొకరికి ఉపయోగం అనే ధృడ సంకల్పంతో దుస్తులు పేద ప్రజలకు పంచి పెట్టి మానవత్వం చాటుకుంటున్నారు. ఈ దుస్తులను ధాతలు ప్రముఖ ఆర్యవైశ్య మిత్రులు గోల్డ్‌షాప్ యజ మాని మైలవరపు వీరభద్రం 16వ వార్డు కౌన్సిలర్ రైతు సోదరులు వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, ప్రకాష్ టైప్ ఇన్స్టిట్యూట్ రమేష్, వెంకట్ కృష్ణా ఐరన్ అండ్ జనరల్ స్టోర్ యజ మాని యరగర్ల కొండలరావు, ఇంకా అనేక మంది ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలు తమ ఇంట్లోని అదనపు దుస్తులు, సామా నులు వితరణ చేయగా వాటిని నిరుపేద కుటుంబాలకు సహాయం చేసి వారి అవస రాలను తీరుస్తున్నారు. ఈ కార్య క్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

హమాలీలతో మంత్రి తుమ్మల ముచ్చట్లు

-మంత్రి తుమ్మల ముందు చూపుతోనే సాగునీటి కొరత తీరింది



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ధాన్యం కాటా కార్మికులతో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముచ్చటించారు. ఆది వారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కల్లూరు వెళ్తున్న మార్గ మధ్యలో బోడు మల్లు వద్ద ధాన్యం కాంటాలు వేస్తున్న హమాలీలను చూసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన వాహనాన్ని ఆపి వారి వద్దకు వెళ్లి ముచ్చటించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది ధాన్యం దిగుబడి ఎలా వచ్చింది, మార్కెట్‌లో ధరలు ఏవిధంగా ఉన్నాయి, ఈ ప్రాంతంలో సాగు పరిస్థితులు ఎలా ఉన్నాయంటూ క్షేత్రస్థాయిలో వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఎలి నినో ప్రభావం తీవ్రంగా ఉన్నప్పటికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముందు చూపుతో వ్యవహ రించి సకాలంలో గోదావరి జలాలను విడుదల చేయించారని కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఆ నీటి చలువవల్లే మండలంలో వరి సాగు విస్తీర్ణం పెరిగిందని, ఎక్కడ నీటి ఎద్దడి రాకుండా పంట చేతికి వచ్చిందని హమాలీలు తెలిపారు. కాన్వాయ్ ఆపి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తమ వద్దకు వచ్చి సమస్యలను, పరిస్థితులను అడిగి తెలుసుకోవడంపై హమాలీలు ఆనందం వ్యక్తం చేశారు.

కొత్త వాహనాలు కొనుగోలు చేయాలి

-డ్రైవర్ల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ప్రభుత్వ డ్రైవర్లు ఉండి వాహనాలు లేని చోట కొత్త వాహనాలు కొనుగోలు చేయాలని తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఉమ్మడి ఖమ్మంజిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన సంఘం కార్యాలయంలో ఆదివారం జరిగింది. జిల్లాలో అకాల మరణం చెందిన డ్రైవర్లకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన పిఆర్‌సి, డిఏ బకాయిలను వెంటనే ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ డ్రైవర్లు ఉండి వాహనాలు లేని చోట కొత్త వాహనాలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను టిజిజేఏసి ద్వారా ప్రభుత్వానికి తెలియజేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌజ్ బిల్డింగ్ సొసైటీ ఛైర్మన్ ఎండి సలీం, ముఖ్య సలహాదారుడు కె. కోటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షుడు బి. రామారావు, జిల్లా కోశాధికారి ఎస్‌వి ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు లింగంపల్లి గంగన్న, గౌరవ సలహాదారుడు నర్సింహారావు, కొత్తగూడెం జిల్లా కన్వీనర్ వనమా శ్రీనివాసరావు, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు కె. రాఘవులు, కో కన్వీనర్ నాగరాజు, కొత్తగూడెం జిల్లా ముఖ్య సలహాదారులు ఆదినారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

500 మంది అయ్యప్పలకు అన్నప్రసాద వితరణ



ప్రజాపక్షం/సత్తుపల్లిः స్వామియే శరణమయ్యప్ప.. అన్నదాన ప్రభువే శరణ మయ్యప్ప.. అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణల మధ్య సత్తుపల్లి పట్టణ శివార్లలోని శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం భక్తిశ్ర ద్ధలతో ప్రారంభమైంది. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది అయ్యప్ప దీక్షాధారులకు అన్నప్రసాదం వితరణ చేశారు. సత్తు పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రెహనా బేగం కమల్ పాషా దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజా కార్య క్రమాల్లో పాల్గొని, దాతల సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన 60 రోజుల అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయ్యప్ప దీక్షాధారులకు ఆధ్యాత్మిక వాతావర ణంలో అన్నప్రసాదం అందించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు దోసపాటి అమరలింగేశ్వరరావు (శేషు) అతిథులను శాలువాలతో సత్కరించారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో అన్నదాన కార్యక్రమం నిరంతరాయంగా కొనసా గాలని, దాతల సహకారంతో మరింత మంది భక్తులకు సేవ చేసే అవకాశం కలగాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వివిధ అపర్ణనాగభూషణం, హకీం పాషా, శ్రీని వాస్, రాము, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నకేశవరావు, ఆలయ కమిటీ ఉపాధ్య క్షుడు దురిశేటి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి పోలిశెట్టి శ్రీ శివకుమార్, అన్నదాన కమిటీ ఇన్‌చార్జి భీమిశెట్టి శ్రీనివాసరావు, రావి నాగేశ్వరరావు, వడ్లపట్ల ఫణికుమార్, గాధంశెట్టి నాగరాజు తది తరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి దుర్మరణం



ప్రజాపక్షం/కూసుమంచి: కూసుమంచి మండలం నేలపట్ల గ్రామానికి చెందిన చెన్నబోయిన రాజేష్(34)చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. ఆదివారం రాత్రి గ్రామ సమీపంలోని చెరువులోకి వెళ్లిన రాజేష్ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చేపట్టారు. చెరువు గట్టుపై అతడి చెప్పులు కనిపించడంతో స్థానికుల సహా యంతో చెరువులో వెతికారు. తెల్లవారుజామున రాజేష్ మృతదేహం లభ్య మైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. రాజేష్ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

పోలీస్ స్టేషన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తా

-ప్రహరీ, సిబ్బంది నివాసాలు, మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాలి
-అశ్వారావుపేట ఎంఎల్ఏ జారే ఆదినారాయణ



ప్రజాపక్షం/చండ్రుగొండ: పోలీస్ స్టేషన్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయనున్నట్లు అశ్వారావుపేట ఎంఎల్ఏ జారే ఆదినారాయణ హామీ ఇచ్చారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆయన, ప్రహరీ గోడ నిర్మాణం, పోలీస్ సిబ్బంది నివాసాల ఏర్పాటు, స్టేషన్ మరమ్మతులకు నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు అందజేయాలని ఆదేశించారు. అనంతరం ఎంఎల్ఏ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని మద్దకూరు, శీతాయిగూడెం, దామరచర్ల, అయ్యన్నపాలెం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రాలను సందర్శించి ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంఎల్సీ అభ్యర్థి రామిరెడ్డి సర్వోత్తమరెడ్డి విజయానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎస్ఐ విజయకుమారి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్లమోతు రమణ, నాయకులు అంకిరెడ్డి, కృష్ణారెడ్డి, భోజ్యా నాయక్, పట్టణ అధ్యక్షుడు తుమ్మలపల్లి సురేష్, సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, ఇమ్రాన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కార్డన్ అండ్ సెర్చ్

- భారీగా సోదాలు నిర్వహించిన పోలీసులు



ప్రజాపక్షం/భద్రాచలం ; పట్టణ శివారులోని రాజుపేట కాలనీలో పోలీసులు ఆదివారం తెల్లవారు ఝామున కార్టన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. డిఎస్పి అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఇంటింటికీ సోదాలు చేశారు. ఈ తనిఖీల్లో సరైన ధృవీకరణ పత్రాలు లేని 42 ద్విచక్ర వాహనాలు, 8 ఆటోలు నంబర్ ప్లేట్లు లేని 8వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనకు సంబంధించి మొత్తం 150 కేసులు నమోదు చేసి రూ. 36390 జరినామా విధించారు. కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా డిఎస్పి అరుణ్ కుమార్ కాలనీవాసులతో మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాల వినియోగం విక్రయం అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి సేవించే వారిని గుర్తించి డి అడిక్షన్ కేంద్రాలకు తరలించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. కాలనీల్లో నేరాల నియంత్రణ ప్రజల భద్రత కోసం సిసి కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వానహదారులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఓటిపిలు, బ్యాంకు వివరాలు యూపిఐ పిన్‌లను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాల భారినపడిపడితే 1930 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలింగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి తనిఖీలు ఇక ముందు కూడా ముమ్మరంగా కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజు వెంకటప్పయ్య పోలీస్ అధికారులు, సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది డాగ్ స్క్వాడ్ బృందం తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

-మాజీ జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత



ప్రజాపక్షం/బూర్గంపాడు: అర్హులైన పట్టభద్రులందరూ ఎంఎల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని బూర్గంపాడు మండల మాజీ జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో కీలకమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల నమోదు కార్యక్రమంలో భాగంగా తాళ్లగొమ్ముూరు, గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా శ్రీలత మాట్లాడుతూ ఉద్యోగులు, గ్రామాల్లోని పట్టభద్రులు, చుట్టు పక్కల ప్రాంతాల్లో నివసించే అర్హులందరికీ ఓటరు నమోదు విధానంపై వివరించి, నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, బీఆర్‌టీయూ అధ్యక్షుడు సానికొమ్ము శంకర్‌రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు కొనకాంచి శ్రీను, తిరుపతి ఏసుబు, సోము లక్ష్మీ చైతన్యరెడ్డి, చల్ల కోటి పూర్ణచందర్‌రావు, క్రరీ నాగేశ్వరరావు, బానోత్ శ్రీను, గడ్డం అశోక్, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఘోర ప్రమాదం

-లిఫ్ట్ రోప్ తెగి ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలు
-మధ్యప్రదేశ్‌కు చెందిన కార్మికుడి మృతి



ప్రజాపక్షం/మణుగూరు : భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో జరిగిన ప్రమాదం కలకలం రేపింది. కేంద్రంలోని సిస్కన్ సంస్థకు చెందిన డీవాటరింగ్ ప్లాంట్ వద్ద సివిల్ పనులు నిర్వహిస్తుండగా సిమెంట్ మిశ్రమాన్ని తరలించే లిఫ్ట్ రోప్ తెగి కార్మికులను తాకడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. ఈ ఘటనలో మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక కార్మికుడు మృతి చెందినట్లు తెలిసింది. పనులు జరుగుతున్న సమయంలో లిఫ్ట్ రోప్ తెగిపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. గాయపడిన కార్మికులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. మృతిచెందిన కార్మికుడి పూర్తి వివరాలు, గాయపడిన మరో ఇద్దరి ప్రస్తుత పరిస్థితిపై అధికారిక సమాచారం తెలియాల్సి ఉంది.

కార్మికుల భద్రతపై ఆందోళన...

విద్యుత్ కేంద్రంలో నిర్మాణ పనులు నిర్వహించే ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. లిఫ్ట్ రోప్ తెగిపోవడానికి గల కారణాలు ఏమిటి? పనులు ప్రారంభించే ముందు పరికరాల భద్రతను తనిఖీ చేశారా? కార్మికులకు అవసరమైన రక్షణ చర్యలు కల్పించారా? అనే అంశాలపై సంబంధిత అధికారులు విచారణ జరపాల్సి ఉంది.

ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి...

ఈ ఘటనపై భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం యాజమాన్యం, సంబంధిత కాంట్రాక్ట్ సంస్థ స్పందించి పూర్తి వివరాలను వెల్లడించాలని కార్మికులు, స్థానికులు కోరుతున్నారు. ప్రమాదానికి గల కారణాలను గుర్తించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, మృతుడి కుటుంబానికి న్యాయం చేసి, గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి.

నేడు పాలేరు నియోజకవర్గ గ్రాడ్యుయేట్స్ ఎంఎల్సీ సన్నాహక సమావేశం

ప్రజాపక్షం/కూసుమంచి: పాలేరు నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో సోమవారం మధ్యాహ్నం 3గంటలకు ఖమ్మంలోని టీసీవీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి తెలిపారు. సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరుకానున్నారని పేర్కొన్నారు. కూసుమంచి మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బూత్ స్థాయి ఏజెంట్లు(బీఎల్ఏలు)తప్పని సరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

భక్తులతో సందడిగా మారిన పెద్దమ్మగుడి



ప్రజాపక్షం/పాల్వంచ : మండల పరిధి కేశవాపురం, జగన్నాధపురం గ్రామాల మధ్యన వేంచెసియున్న (శ్రీకనకదుర్గ) పెద్దమ్మతల్లి దేవస్థానం ఆదివారం అధిక సంఖ్యలో వచ్చిన భక్తులతో సందడిగా మారింది. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులు చెల్లించుకొన్నారు.ఈ సంధర్భంగా దేవాలయ ఆవరణంలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామిని దర్శించుకొని స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. దేవస్థాన ఆధ్వర్యంలో క్యూలైన్‌లో ఉచిత పులిహోరప్రసాద వితరణ, మంచినీటి వసతి, అన్నదానం తదితర ఏర్పాట్లను చేశారు.

– నేడే చండీహోమం : పౌర్ణమి రోజును పురస్కరించుకొని నేడు ఆలయ యాగశాలలో చండీ హోమం నిర్వహిస్తున్నామని ఆలయ కార్యనిర్వాహణాధికారి విజయాచారి తెలిపారు. హోమంలో పాల్గొనే భక్తులు ముందుగా గానీ అదే రోజుగాని రూ.2516/లు చెల్లిచి రశీదు తీసుకొని గోత్రనామాలను నమోదు చేసుకోవాలన్నారు. హోమంలో పాల్గొనే వారు సాంప్రదాయ వస్త్రాలను ధరించాలని సూచించారు. హోమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్ర ప్రసాదములతో పాటుగా ఉచిత అన్న ప్రసాదములను ఏర్పాటు చేస్తామన్నారు. పూర్తి వివరాల కోసం 6303408458 కి ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు.

ఘనంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం



ప్రజాపక్షం /గుండాల : మండల కేంద్రంలోని రామాలయం వద్ద నిర్మించిన శ్రీ మహాలక్ష్మి ఆలయం నిర్మించి సంవత్సరం పూర్తైన సందర్భంగా ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. దీనితో ఆలయం వద్ద పండుగా వాతవర్ణం నెలకొంది. ఆలయంలో ప్రధాన అర్చకులచే ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాత పోలు రమేష్‌రేణుక దంపతులు వారి కుటుంభ సభ్యులచే ప్రత్యేక పూజలను నిర్వహించగా, కార్యక్రమానికి మహిళలు బారిసంఖ్యలో పాల్గొనగా అర్చకులు మహిళలచే కుంకుమ పూజలను నిర్వహింప చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పోలు రాజెందర్,పోలు సురేష్ నిర్వహించారు. అనంతరం పోలు రమేష్‌రేణుఖ, పోలుకనకయ్యరాజేశ్వరిలను రామాలయకమిటి సభ్యులు పట్టు శాలువాలతో సత్కరించి, భగవత్ గీతా అందచేశారు. కార్యక్రమంలో తిరుకవళ్ళూరి వెంకటేశ్వర్లు, కోడూరి శ్యాం, యాసారపు సురేష్, బత్తిని సాయన్న, పిల్లి క్రిష్ణ, చెన్నం రాంబాబు, మాచర్ల వంశి, రంజిత్, యాకయ్యలు ఉన్నారు.

బిఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన రేగా



ప్రజాపక్షం /గుండాల : మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టి కార్యా లయాన్ని ఆ పార్టి మాజి ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదివారం ప్రారంభింప చేశారు. ముందుగా పార్టి కార్య కర్తలతో కూడి భారీ ర్యాలిని నిర్వహించారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజల కష్టాలు పోవాలంటే కాంగ్రెస్ సర్కారు పోయి , బిఆర్ఎస్ పార్టి వస్తే ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. రాష్ట్రంలో రానున్నది బిఆర్ఎస్ సర్కారే అన్నారు. కాంగ్రెస్ పార్టి ఇచ్చిన 420 హామీలను , ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజక వర్గ ఎన్నికల ఇన్ చార్జి దిండిగల రాజెందర్, ఆళ్ళపల్లి మాజి ఎంపిపి మంజుభార్గవి, మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, పార్టి నాయకులు గడ్డం వీరన్న, వట్టం రవి, గడ్డం రమేష్, నిట్టా రాములు, డా.రాము, నాగేశ్వరావు, సుదాకర్, అజ్జు, కాలు, నగేష్, ప్రమోద్, తాటి పాపరావు, రవి, ప్రకాష్, శోభన్, వార్డు నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోండి

వైరా కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్



ప్రజాపక్షం/వైరా: ఖమ్మం–వరంగల్–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని వైరా మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, పట్టభద్రులు తమ అభిప్రాయాన్ని ఓటు ద్వారా తెలియజేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన పట్టభద్రుదలు నిర్ణీత గడువులోగా పసరమైన ధృవపత్రాలతో తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని సునీతప్రసాద్ విజ్ఞప్తిచేశారు. పట్టభద్రుదలందరూ ఈ ప్రక్రియపై అవగాహన పెంచుకొని, ఓటరు నమోదులో భాగస్వాములు కావాలని సునీత కోరారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్





ప్రజాపక్షం/వైరాः ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుదల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పిలుపునిచ్చారు. వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుదల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమంపై నియోజకవర్గ పార్టీ నాయకులు, బిఎల్‌వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌తో ఖమ్మం జిల్లా టిపిసిసి కోఆర్డినేటర్, జిల్లా ఇంచార్జి దుద్దిళ్ల శ్రీనుబాబు, ఏఐసిసి కోఆర్డినేటర్ వేగి వెంకటేష్, పట్టభద్రుదల ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టిపిసిసి అధికార ప్రతినిధి లోకేష్‌యాదవ్, రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి క్లస్టర్ పరిధిలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటర్లుగా నమోదు చేయించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు స్వర్గీయ రామ్‌రెడ్డి వెంకటరెడ్డి, రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డిల తనయుడు రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి పట్టభద్రుదల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, ఆయన విజయానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క నాయకత్వంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే ఎలానినో ప్రభావంతో వ్యవసాయ రంగానికి ఎదురయ్యే ఇబ్బందులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, నీటిని పొదుపుగా వినియోగించేలా చైతన్యపరచాలని పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ సాగు ప్రణాళికలను రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్బూరి నరహరి, వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మార్కెట్ చైర్మన్ బోళ్ల గంగారావు, జిల్లా అధికార ప్రతినిధి పమ్మి అశోక్, దాసరి దానియేలు, మండల అధ్యక్షుడు శీలం చంద్రశేఖర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీతారాములు, ఐదు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో మాలధారణ



ప్రజాపక్షం/మధిరः మధిర పట్టణంలోని లడక్ బజార్ అయ్యప్ప భక్త బృందం చెరుపల్లి శ్రీధర్ గురుస్వామి ఆధ్వర్యంలో లడక్ బజార్, బంజారా కాలనీకి చెందిన 41 మంది యువకులు స్థానిక అయ్యప్ప స్వామి ఆలయం నందు అయ్యప్ప స్వామి మాలధారణ గావించుకొని 41 రోజులు మండల దీక్షను ప్రారంభించారు. అయ్యప్ప స్వామి నామస్మరణ...భక్తి పారవశ్యం... శరణుఘోషల నడుమ అయ్యప్ప స్వామి ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. నిష్ట, నియమాలతో స్వామి వారి దీక్ష చేపట్టిన భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో దీక్షను విజయవంతంగా పూర్తి చేయాలని గురుస్వాములు భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు వెలిశెట్టి శ్రీనివాసరావు, దొంతెబోయిన హనుమంతరావుతో పాటు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

బీసీ హక్కుల సాధన సమితి సమావేశం

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ः ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని గొల్లగూడెంలో సిపిఐ పార్టీ అనుబంధ సంఘమైన బీసీ హక్కుల సాధన సమితి ప్రథమ మహాసభను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మొహ్మద్ మౌలానా ముఖ్య అతిథులుగా హాజరై బీసీ హక్కుల పోరాటానికై చేయవలసిన వివిధాలపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొలిశెట్టి వేణు, ఉపాధ్యక్షుడిగా మండలి సైదులు, కార్యదర్శిగా గోపయ్య, దంతాల మల్సూర్‌తో పాటు కమిటీ సభ్యులు నియామకమయ్యారు. ఈ కార్యక్రమంలో తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, సిద్ధినేని కర్ణకుమార్, లాయర్ శేషగిరి, వీరభద్రం, బట్ట బాబు, కౌన్సిలర్ దండి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఏఐకెఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/మధిరः నవంబర్15 నుండి 18 వరకు నల్గొండలో నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ(ఏఐకెఎస్) జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మధిర పట్టణంలో ఏఐకెఎస్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎడ్లబండ్ల ర్యాలీ స్థానిక మార్కెట్‌యార్డ్ నుండి ప్రారంభమై అంబేద్కర్ సెంటర్ మెయిన్ రోడ్డు నుండి జిలుగుమాడు వరకు నిర్వహించనున్నారని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు తెలిపారు. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభం, రైతుల సమస్యల పరిష్కారంలో ఈ మహాసభలు కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి చారిత్రక నేపద్యమున్న నల్గొండ, గడ్డపై జాతీయ మహాసభలు నిర్వహించడం ప్రత్యేక ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. నవంబర్15న లక్ష లాది మంది రైతులతో మహా ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎస్ మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యుడు శీలం నర్సింహారావు, పట్టణ, మండల కార్యదర్శి పడకండ మురళి, మందా సైదులు, నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ, పెంటి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపులు రాజకీయ శక్తిగా ఎదగాలి



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : మున్నూరు కాపులు రాజకీయ శక్తిగా ఎదగాలని రాబోయే కార్పోరేషన్ ఎన్నికల్లో ఇతర కులాలను కలుపుకుని మేయర్ పదవే లక్ష్యంగా ముందుకు సాగాలని మున్నూరు కాపు సంఘం నాయకులు ఆర్‌జెసి కృష్ణ తెలిపారు. ఆదివారం ఆర్‌జెసి కృష్ణ నివాసంలో ఆయన అధ్యక్షతన కొండా దేవయ్య మున్నూరుకాపు సంఘం జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేవయ్య నాయకత్వంలోని మున్నూరు కాపు సంఘాన్ని త్వరలోనే విస్తృత పరుస్తామని తెలిపారు. సంఘం అనేది సరైన నిర్మాణంతో సాగాలని మున్నూరుకాపుల చరిత్ర తెలియని వారి చేతుల్లోకి వెళ్లకుండా చూడాలన్నారు. మూడు కుటుంబాల పాలనకు పరిమితమయ్యే సంఘంగా మారకూడదని తెలిపారు. పదేళ్ల పాటు సంఘాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం కేవలం ఖమ్మం నగరానికే పరిమితం కాకుండా జిల్లా వ్యాప్తంగా విస్తరించాలన్నారు. సేవా రంగంలోనూ సంఘాన్ని ముందు వరుసలో ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శెట్టి రంగారావు, బచ్చు విజయ్‌కుమార్, లక్కినేని సుధీర్, రావర్తి శరత్, పొన్నం వెంకటేశ్వర్లు, కనిశెట్టి నర్సయ్య, సాగర్, పిన్ని కోటేశ్వరరావు, మాటేటి కిరణ్, లక్కినేని శ్రీదేవి, పసుపులేటి నాగరాజు, జ్ఞానేష్, వరప్రసాద్, సతీష్, రాజా, రవి, శంకర్ బాబు, ఎండివో రవి, శ్రీహరి, భద్రయ్య, శ్యామ్ పాల్గొన్నారు.

మన ఓటు.. మన గొంతుక..

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమకారుల ప్రాతినిధ్యానికి టీయూఎఫ్ పిలుపు



ప్రజాపక్షం/సత్తుపల్లిः రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుల తరపున అభ్యర్థిని నిలబెట్టి, చట్టసభల్లో తమ గొంతుక వినిపించుకునేలా ఉద్యమకారులంతా ఐక్యంగా కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) నాయకులు పిలుపునిచ్చారు. టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీమా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు ఎల్.ఎస్. రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు గుంట్రు రామకృష్ణారావు, కార్యదర్శి కిన్నెర వెంకటేశ్వరరావు అధ్యక్షతన సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ రింగ్ సెంటర్‌లోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద 'మన ఓటు.. మన గొంతుక పోస్టర్‌ను ఆవిష్కరించారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమకారుల తరపున అభ్యర్థిని నిలబెట్టి గెలిపించుకోవాలని, మేధావులను కలుపుకొని ఐక్యంగా మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని వివిధ మండలాల టీయూఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ఎంబిబిఎస్ సీటు సాధించిన ఆదివాసి విద్యార్థికి ఆర్థికసాయం



ప్రజాపక్షం/వైరాः చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి, అమ్మమ్మ వద్ద ఉంటూ కూలి పనులు చేసుకుంటూ చదువుకున్న ఓ ఆదివాసి విద్యార్థి పట్టుదలతో ఎంబిబిఎస్‌లో ప్రభుత్వ కోటాలో సీటు సాధించాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం గ్రామానికి చెందిన నక్క సంతోష్ నీట్‌లో మంచి ర్యాంకు సాధించి, కొడంగల్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రవేశం పొందాడు. విద్యాభ్యాసం కోసం ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న సంతోష్‌కు పలువురు ధాతలు ఆర్థిక సాయం అందిస్తూ ఎన్నారై కొండబోలు సురేష్ కుమార్ అందించిన ఆర్థిక సహకారంతో రూ.10వేల నగదును సోమవారం వైరా పట్టణ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థి సంతోష్‌కు అందజేశారు. వైరా పట్టణ ఎస్సై పుష్పాల రామారావు, విశ్రాంత అధ్యాపకులు బెజవాడ వీరభద్రరావుతో కలిసి ఈ నగదును అందించారు. ఈ సందర్భంగా ఎస్సై పుష్పాల రామారావు మాట్లాడుతూ మారుమూల ఆదివాసిగూడెంలో జన్మించి, చిన్న తనంలోనే తల్లిదండ్రులను కోల్పోయినప్పటికీ సంతోష్ పట్టుదలతో చదువును కొనసాగించి నీట్‌లో మంచి ర్యాంకు సాధించి, ప్రభుత్వ కోటాలో ఎంబిబిఎస్ సీటు పొందడం అభినందనీయమన్నారు. సంతోష్ విజయ ప్రస్థానం ఆదివాసం విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు విద్యకు అడ్డంకిగా మారకూడదని, ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ధాతలు ప్రోత్సహించాలని కోరారు. సంతోష్ భవిష్యత్తులో వైద్యుడిగా ఎదిగి పేదలకు, ముఖ్యంగా గిరిజన ప్రాంత ప్రజలకు వైద్యసేవలు అందించాలని ఆకాంక్షించారు.

పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి తుమ్మల



ప్రజాపక్షం/వేంసూరుः వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పలు కుటుంబాలను పరామర్శించారు. వేంసూరు మండలంలోని మర్లపాడు, కందుకూరు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను కలిసి, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బండి గుర్నాథ్ రెడ్డి, వెల్ది జగన్ మోహన్ రావు, గొర్ల సంజీవరెడ్డి, మహమ్మద్ పైజుద్దీన్, పుచ్చకాయల సోమిరెడ్డి, రాచూరి గంగరాజు, బొమ్మను వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరు లక్షల కుటుంబ సంక్షేమ నిధి చెక్కు పంపిణీ



ప్రజాపక్షం/పెనుబల్లిः పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ వీఎం బంజర పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ పెనుబల్లి మండలం 13వ మహాసభ ఆదివారం నిర్వహించారు. ఇటీవల మృతి చెందిన ఉపాధ్యాయుడు డి వెంకటేశ్వరరావు కుటుంబానికి టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సహాయ నిధి పథకం ద్వారా ఆరు లక్ష రూపాయల చెక్కును ఎఫ్ డబ్ల్యూ ఎస్ రాష్ట్ర బాధ్యులు చెన్నయ్య జైపాల్ జిల్లా కన్వీనర్ షరీఫ్ జిల్లా అధ్యక్షులు, మండల విద్యాధికారి కే మోహన్ రావు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ కుటుంబ సహాయ నిధి పథకం యొక్క విశిష్టతను తెలియజేసి ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఈ పథకంలో చేరి చనిపోయిన ఉపాధ్యాయ కుటుంబానికి భరోసా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం ఇకనైనా దృష్టి సారించి పరిష్కారం దిశగా అడుగులు వేయాలని కోరారు. వివిధ రకాల పాఠశాలను ఏర్పాటు చేయడం ద్వారా విద్యారంగం బలహీన పడుతుందని ఉన్న ప్రభుత్వ పాఠశాలను మరింత అభివృద్ధి చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్యదర్శి బండి నరసింహారావు, జిల్లా కార్యదర్శులు వి వి రామారావు, కే నిర్మల కుమారి, ఏం రాము తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరుల త్యాగాలు చిరస్మరణీయం



- ఘనంగా పోలీస్ సైకిల్ ర్యాలీ

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం ; పోలీస్ అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయమని డిఎస్పి ఆదినారాయణ అన్నారు. పోలీస్ అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పోలీసులు జిల్లా కేంద్రంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ రైల్వే స్టేషన్ సమీపం నుండి పాత డిపో పోస్టాఫీస్ సెంటర్ మీదుగా కొత్తగూడెం 1టౌన్ పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా డిఎస్పి ఆదినారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి సేవలను ప్రజలకు తెలియ జేయాలనే ఉద్దేశ్యంతో ప్రధానంగా ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. దేశం సమాజం ప్రజలరక్షణ కోసం ఆమరవీరులు చేసిన త్యాగాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రజల శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని పోలీస్ అమరుల త్యాగాలను ప్రతీ ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. పోలీసులుప్రజల మధ్య సంత్సంబంధాలు మరింత బలోపేతం చేసేందుకు ఇటువంటి కార్యక్ర మాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిటిఏ స్పి అసిస్టెంట్ కమాండెంట్లు రామకృష్ణారెడ్డి, రంజిత్ కుమార్ సిఐలు వెంకటేశ్వర్లు ఇంద్రసేనారెడ్డి జితేందర్ ఆర్ఐలు సుధాకర్ కృష్ణారావు జివి రామారావు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల భద్రత కోసం అహర్నిశలు శ్రమించే పోలీసులకు జేజేలు



-కోట మైసమ్మ జాతరలో పటిష్ట బందోబస్తు

ప్రజాపక్షం/కారేపల్లి: సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా నిధులు నిర్వహించిన సీఐ నునావత్ సాగర్, ఎస్ఐ బైరి గోపి ఆధ్వ ర్యంలో పోలీసులు భారీ బందో బస్తు నిర్వహించారు. సింగరేణి మండలం ఉసిరికాయపల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన కోట మైసమ్మ జాతర ప్రశాంతంగా ముగియడంతో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషించింది. జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చినప్పటికీ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహించడం అభినందనీయం. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా, ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించారు. జనసం దోహాన్ని క్రమబద్ధీకరించడం, భద్రతా చర్యలు చేపట్టడం వంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ భక్తుల్లో భరోసా కల్పించారు. పండుగలు, జాతరల సమయంలో శాంతిభద్రతలను కాపాడటం, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం పోలీసుల ప్రధాన బాధ్యత. ఆ బాధ్యతను గుర్తు చేస్తూ కోట మైసమ్మ జాతర ప్రశాంతంగా సాగేందుకు కృషి చేసిన పోలీసుల సేవలు ప్రశంస నీయం. ప్రజల భద్రతే లక్ష్యంగా, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించిన పోలీస్ శాఖకు అభినందనలు.

ముగ్గురు మంత్రులున్నా ముందస్తు చర్యలు శూన్యం



-తక్షణమే రైతు రుణమాఫీ అమలు చేయాలి
-బిజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు

ప్రజాపక్షం/జూలూరుపాడుః ముగ్గురు మంత్రులు ఉన్నా ముందస్తు చర్యలు శూన్యం అని, తక్షణమే రైతు రుణమాఫీ అమలు చేయాలని బిజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలూరుపాడు మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన బిజెపి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు లేక రైతుల పంటలు ఎండిపోతున్నాయని, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు రోజుకి నాలుగు ఐదు గంటల కరెంట్ కూడా వ్యవసాయానికి అందట్లేదు అన్నారు. ఎల్ నీనో ప్రభావం ఉందని సంవత్సరం క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలిసినా కూడా ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల రైతులు పంటలు దెబ్బతింటు న్నాయి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి నీళ్లు ఉండి పవర్ ప్లాంట్ బొగ్గ గనులు మన దగ్గరే ఉండి ముగ్గురు మంత్రులు ఉండి ఈ జిల్లాల కరెంటు కోతలు ఉన్నాయంటే సిగ్గుచేటు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంటల భీమాను తెలంగాణ ప్రభుత్వం అమ లు చేయకపోవటం వల్ల ఈరోజు రైతుకి పంట నష్టపరిహారం రావడం లేద న్నారు. దీనికి నైతిక బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం వహించాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా ముఖ్యమంత్రి ఢిల్లీలో ఓటు చోరీ అని చెప్పి తిరుగుతున్నారన్నారు. తెలంగాణలో ఓటు చోరీ చేసే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేశారా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలి అన్నారు. వరంగల్ డెకరేషన్ లో రైతులకు ఇచ్చిన హామీలన్నీ కూడా అమలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వర రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి చింతనపు రామారావు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు నున్న రమేష్, సిరిపురపు ప్రసాద్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నిమ్మ టూరు రామారావు, సిరిపురపు గోపాలరావు పాల్గొన్నారు.

కార్యాలయాల్లో పాముల బెడద

ప్రజాపక్షం/కల్లూరుః ప్రభుత్వ కార్యా లయ ఆవరణలలో పాములు బెడదతో అధికారులు భయభ్రాంతులకు గురవుతు న్నారు. మండల పరిధిలోని ఎన్ఎస్పి సర్కి ల్ కార్యాలయాలు, మార్కెట్ కమిటీ ఆవర , ఎంపీడీవో, తహశీల్దార్, వెటర్నరీ, ఎం ఈఓ, రైతు వేదిక, ఉపాధి హామీ, ఐకెపి మండల సమాఖ్య కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, పంచాయతీరాజ్ డిఇ, కార్యా లయం పలు శాఖల కార్యాలయాల ఆవర ణలో పాములు స్వైర విహారం చేస్తుండ టంతో అధికారులు అప్రమత్తమై జాగ్రత్త పడుతున్నారు. ఈ సందర్భంగా ఆవరణ లలో పరిసరాలలో చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేస్తూ జాగ్రత్త పడుతూ, కిటికీలకు మెసులు ఏర్పాటు చేసుకుంటున్నారు. పా ములతో పాటు కుక్కలు, కోతులు పట్ల జాగ్రత్తగా ఉంటున్నామన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై అవగాహన



ప్రజాపక్షం/ఇల్లందు: త్వరలో జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునేలా బీఆర్ఎస్ పార్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఇల్లందు మాజీ ఎంఎల్ఏ, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బానోత్ హరి ప్రియ నాయక్ సూచన మేరకు ఆదివారం ఇల్లందు మున్సిపాలిటీలోని 14,15, 16వ వార్డుల్లో పట్టభద్రులతో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇల్లందు నియోజకవర్గ ఎంఎల్సీ ఎన్నికల ఇన్‌చార్జి చాడ కిషన్‌రెడ్డి పాల్గొని ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రుల బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు ప్రక్రియపై ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో టేకులపల్లి పీఏసీఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు, తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకుడు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు 11వ వార్డు మాజీ కౌన్సిలర్ జేకే శ్రీను, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు భూక్యా దలసింగ్ నాయక్, యువజన నాయకులు గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, ఎంటెక్ మహేందర్, నెమలి నిఖిల్, 14,15వ వార్డుల నాయకురాళ్లు ఎల్ సులక్షణ, సంతోషి పాసి, 16 వ వార్డు నాయకులు ఎస్‌కె చాంద్ పాషా, అద్దంకి రంజిత్, భవేష్ కుమార్, గండమల్ల రామకృష్ణ, కొండ రవికాంత్, దుర్గ లోదు, ధనాల వాసు, రెండో వార్డు మాజీ కౌన్సిలర్ కటకం పద్మావతి, ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ తోట లలిత శారద, బాసాని రాము, నీలం రాజశేఖర్, రమేష్, సునీల్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి, గిరిజన దర్బార్

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం ; నేడు ఐడిఓసిలో ప్రజావాణి, ఐడిడిఎలో గిరిజన దర్బార్ నిర్వహించనున్నట్లు ఆయా కార్యాలయాల పరిపాలనాధికారులు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవచూపాలని, సకాలంలో విధులకు హాజరు కావాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం దోరణి ప్రదర్శించే వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అయ్యప్పలకు అన్నదానం ప్రారంభం



ప్రజాపక్షం/నేలకొండపల్లి : మండల కేంద్రం లోని అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదానం కార్య క్రమంను ఆదివారం ప్రారంభించారు. మండల కేం ద్రంలోని రుచి చికెన్ సెంటర్ యాజమాని భూక్యా ఉపేందర్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ను చేపట్టారు. అయ్యప్ప మాలధారణ భక్తులకు ప్రతీ రోజు 500 మంది కి పైగా భక్తులకు అన్నదానం చేసేలా కార్యచరణ ను చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాత ఉపేందర్ మాట్లాడారు. అన్నదానం కోసం ప్రత్యేకంగా షెడ్డు ను నిర్మించిన ట్లు తెలిపారు. గతేడాది మాదిరిగానే 41 రోజుల పాటు అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్న దానం చేయనున్నట్లు తెలిపారు. కావునా భక్తులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. కార్యక్రమంలోపలువురుఅయ్యప్పగురుస్వాములుభక్తులు పాల్గొన్నారు.

కళాకారులకు సన్మానం



ప్రజాపక్షం/నేలకొండపల్లి : మండలంలోని వివిధ రంగాల కళాకారులను బీజేపీ మండల కమిటి ఆధ్వ ర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ప్రపంచ కళాకారుల దినోత్సవం సందర్భంగా కళాకారుల సన్మాన కార్యక్రమం ను చేపట్టారు. మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన కళాకారులు ఏపూరి సత్యనారాయణ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడారు. సమాజం కు మానసిక ఆనందంతో పాటు సాంస్కృతిక చైతన్యం ను అందించే చిత్రకారులు, శిల్పులు, మరియు సకల కళాకారుల సేవలు మరవలేనివి అన్నారు. వారిని గౌరవించుకోవటం మన భాధ్యత అన్నారు. కళాకారుల కుంచె కు సాటి మరోకటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, పిట్టల సూరిబాబు, కాళంగి వెంకటేశ్వర్లు, మూడు రమేష్, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమతంగా ఉండాలి



ప్రజాపక్షం/నేలకొండపల్లి: ప్రస్తుత పరిస్థితులలో రైతులు అప్రమ తంగా ఉండాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఆది వారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 28 నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపినట్లు పేర్కొన్నారు. కావునా ప్రస్తుతం వరి కోతకు సిద్ధంగా ఉన్న రైతులు మరియు పత్తి ఏరటా నికి సిద్ధంగా ఉన్న రైతులు ఈ రోజు నుంచి మంగళవారం లోపు పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. పత్తి, వరి రైతులు అప్రమతంగా ఉండి ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. రైతులు ప్రస్తుత పరిసితుల ను అర్థం చేసుకోవాలని సూచించారు. వర్షాలు వలన రైతులు ఎవరూ కూడ నష్ట పోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయం పై గ్రామాలలో రైతులనుచైతన్యం చేయాలన్నారు.

పీహెచ్‌సీలను ఆధునీకరించాలి



ప్రజాపక్షం/దుమ్ముగూడెం: మండల ప్రజలకు నాణ్య మైన వైద్య సేవలు అందించేందుకు దుమ్ముగూడెం, నర సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునీకరించా లని లోక్ రక్షక్ పార్టీ అధ్యక్షుడు కొండా ప్రమోద్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెంలో పీహెచ్‌సీలో 24గంటల వైద్య సేవలున్నప్పటికీ తగినంత సిబ్బంది, మందులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేసి, అవసరమైన వైద్యులు, సిబ్బంది, వైద్య పరికరాలు, మందులను అందు బాటులో ఉంచాలని కోరారు. నరసాపురం పీహెచ్‌సీలో ప్రస్తుతం 12గంటలపాటు మాత్రమే వైద్య సేవలు అందుతున్నాయని, అత్యవసర సమయాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని పేర్కొన్నారు. ఈసమావేశంలో లోక్ రక్షక్ పార్టీ చర్ల మండల అధ్యక్షుడు జహీరుద్దీన్ బాషా, పార్టీ నాయకురాలు చిట్టిమల్ల సుజాత, గుర్రాల విజయ్‌కుమార్, వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

భూములిచ్చిన రైతులకు సాగునీరు ఏది?



ప్రజాపక్షం/అశ్వాపురం: సీతారామ ప్రాజెక్టుకు భూములిచ్చిన అశ్వాపురం రైతులకు సాగునీరు అందించకపోవడంపై బీఆర్ఎస్ నాయకుడు భూక్యా చందులాల్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మంత్రుల ప్రాంతాలకు గోదావరి జలాలు తరలిస్తూ అశ్వాపురం రైతులను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుది సవతి ప్రేమగా అభివర్ణించారు. ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు మౌనం వీడి రైతుల సమస్యలపై స్పందించాలని, తుమ్మలచెరువుతో పాటు మండలంలోని అన్ని చెరువులను నింపేందుకు కార్యాచరణ ప్రకటించా లని డిమాండ్ చేశారు. సీతమ్మ బ్యారేజీ నిర్మాణం పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎలనినో నేపథ్యంలో రైతులకు సాగునీరు, పంటల రక్షణపై ముందస్తు ప్రణాళిక ప్రక టించాలని అన్నారు. రైతులకు హామీలు కాదు, పొలాలకు నీల్లు కావాలని, సమస్య పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాడుతుందని చందులాల్ స్పష్టం చేశారు. ఈ అంశాలపై కోడి అమరేందర్ కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

కండక్టర్‌పై మహిళా ప్రయాణికురాలు దాడి



-బస్సు నుంచి కింద పడి కండక్టర్‌కు తీవ్ర గాయాలు
-తక్షణం చర్యలు తీసుకోవాలని ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్



ప్రజాపక్షం/ ఖమ్మం : చిల్లర కోసం మొదలైన వివాదం చివరకు దాడి వరకు వెళ్లింది. మణుగూరు నుంచి భద్రాచలం వెళ్తున్న ఆర్టిసి బస్సు కండక్టర్ జి. ప్రవీకపై ఓ ప్రయాణికురాలు దాడికి పాల్పడి బస్సు నుంచి కిందకు నెట్టివేసింది. దీనితో కండక్టర్ ప్రవీక కాలుపై నుంచి బస్సు వెళ్లడంతో కాలుకు తీవ్ర గాయమైంది. వివరాల్లోకి వెళితే... ప్రయాణికురాలు రూ. 100 ఇచ్చి రూ.10 టికెట్ తీసుకుంది. చిల్లర దిగేటప్పుడు ఇస్తానని చిల్లర లేదని చెప్పగా ప్రయాణికురాలు వాదనకు దిగింది. ప్రయాణికురాలు అసభ్యంగా మాట్లాడుతుండడంతో బస్సును అశ్వాపురం పోలీస్ స్టేషన్ వద్ద ఆపాలని కండక్టర్ డ్రైవర్‌ను కోరింది. ఇలోపు ప్రయాణికురాలు తాను దిగిపోతానంటూ బస్సు ఆపాలని కోరింది. బస్సు ఆగిన తర్వాత దిగండి అని కండక్టర్ చెబుతుండగా కండక్టర్‌ను నెట్టివేసి కిందకు దిగేందుకు ప్రయత్నం చేసింది. కండక్టర్ రోడ్డుపై పడడంతో బస్సు చక్రం ఆమె కాలుపై నుంచి వెళ్లింది. వెంటనే ప్రయాణికులు 108కు ఫోన్ చేసి కండక్టర్ ప్రవీకను భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. భద్రాచలం మణుగూరు డిపో మేనేజర్ ప్రవీకను పరామర్శించి మెరుగైన వైద్యం కోసం చర్యలు తీసుకున్నారు.

తీవ్రంగా ఖండించిన ఎంప్లాయీస్ యూనియన్ :
కండక్టర్ ప్రవీకపై దాడిని ఎంప్లాయీస్ యూనియన్ తీవ్రంగా ఖండించింది. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్తులో ఇటువంటి పరిణామాలు ఎదురు కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసింది. విధుల్లో భాగంగా భద్రాచలం వచ్చిన ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఈదురు వెంకన్న ఆసుపత్రిలో ప్రవీకను పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించాలని అధికారులను కోరారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కండక్టర్ ప్రవీకను పరామర్శించిన వారిలో ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు జివిస్ నారాయణ, బి. రమణరావు, ఎం. వెంకన్న, మణుగూరు డిపో కార్యదర్శి పవన్‌కుమార్, మధు, మురళీతో పాటు పలువురు ఆమెను పరామర్శించారు. పలు డిపోల వద్ద ఆర్టిసి కార్మికులు ఆందోళన నిర్వహించారు.

సర్‌పై పోరాటం ఆగదు

-ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ
-కాంగ్రెస్ నాయకులు వెంకటేష్



ప్రజాపక్షం/ ఖమ్మం : సర్ పేరుతో బిజెపి ఓట్ల తొలగింపుకు పాల్పడుతుందని దీనిపై కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని ఏఐసిసి నాయకులు వేగి వెంకటేష్ తెలిపారు. రానున్న కాలంలో రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుందన్నారు. కేంద్రంలోని మోడీ, అమిత్‌షా అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఓట్లను తొలగిస్తున్నారని వెంకటేష్ ఆరోపించారు. నవంబర్ ఒకటిన ఢిల్లీలోని రాంలీల మైదానంలో జరిగే భారీ ర్యాలీకి ఖమ్మంజిల్లా నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు. ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని ఆయన తెలిపారు. గ్రామ గ్రామాన రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సామాజిక సేవా దృక్పథంతో పనిచేయాలన్నారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి గెలుపుకు కృషి చేయాలన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి , కాంగ్రెస్ నాయకులు శ్రీనుబాబు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు చక్కిలం రాజేశ్వరరావు, శాసన మండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, మద్దినేని బేబిస్వర్ణకుమారి, సాయికుమార్, దొబ్బల సౌజన్య పాల్గొన్నారు.


మొక్కల పంపిణీ



ప్రజాపక్షం/వైరాः పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నివారణకు పచ్చని చెట్ల పెంపకం ఎంతో అవసరమని వైరా మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి అన్నారు. ఆదివారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 13వ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందితో కలిసి వార్డులోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి మాట్లాడుతూ... భావితరాల భవిష్యత్తు కోసం మొక్కల పెంపకం, ఎంతో అవసరమని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మున్సిపల్ శానిటేషన్ అధికారులు వెంకట్రావు, శ్రీను, పాల్గొన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



ప్రజాపక్షం/వైరాः నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందించడమే లక్ష్యంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ముఖ్యమంత్రి సహాయ నిధి(సిఎంఆర్ఎఫ్), కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. వైరాలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్దిదారులకు ఆయన చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మొత్తం 219 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి(సిఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ చేశారు. మండలాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి. ఏన్కూరు మండలం 37 చెక్కులు, వైరా గ్రామీణ మండలం 42 చెక్కులు, వైరా పట్టణ 28 చెక్కులు, సింగరేణి మండలం 37 చెక్కులు, కొణిజర్ల మండలం 54 చెక్కులు, జూలురుపాడు మండలం 21 చెక్కులు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల క్రింద మొత్తం 81 చెక్కులను పంపిణీ చేశారు. వీటిలో వైరా మండలానికి 33, జూలురుపాడు మండలానికి 48 చెక్కులు ఉన్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందని, అవసరమైన వారికి సహాయం అందించడంలో కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని పలువురు లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందింది. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



ప్రజాపక్షం/ ఖమ్మం : ఎన్నికల సందర్భంగా ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినహామీలను నెరవేర్చాలని ఇన్సాఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మహ్మద్ సలాం డిమాండ్ చేశారు. ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని గతంలో ఉన్న పథకాలను సైతం అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. ఆదివారం ఖమ్మం నగర ఇన్సాఫ్ కమిటీ సమావేశం యాకూబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సలాం మాట్లాడుతూ రాజకీయాల కోసం తమ పదవులను కాపాడుకోవడం కోసం మంత్రులు పనిచేస్తున్నారు తప్ప మైనార్టీల సంక్షేమానికి నిధులు విడుదల చేయడం లేదన్నారు. బిజెపి, కాంగ్రెస్ రెండు రెండేనని పెద్దగా తేడా లేదని సలాం తెలిపారు. హక్కుల సాధన కోసం పోరాటాలే మార్గమని సంక్షేమ పథకాల కోసం ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యానాలి సాంబశివరెడ్డి, ఇన్సాఫ్ నాయకులు ఎండి మజీద్, మహ్మద్ మసియుద్దీన్, జాకీర్, రెహ్మాన్, అక్రం, ముజమిల్ పాల్గొన్నారు.

వేణుగోపాల్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి



ప్రజాపక్షం/ ఖమ్మం : టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ కుటుంబాన్ని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం పరామర్శించారు. ఇటీవల వేణుగోపాల్ తండ్రి శ్రీరాంరావు మృతిచెందిన విషయం విధితమే. నగరంలోని మామిళ్లగూడెంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వేణుగోపాల్ నివాసానికి వెళ్లి శ్రీరాంరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రితో పాటు ఐజెయు నాయకులు నలజాల వెంకట్రావు, ఏనుగు వెంకటేశ్వరరావు, మామిడాల భూపాల్, మహేందర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, స్థానిక కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వరరావు ఉన్నారు.

ఘనంగా కమల్‌రాజ్ జన్మదిన వేడుకలు

నాగులవంచలో రక్తదాన శిబిరం



ప్రజాపక్షం/చింతకాని : బారాస మధిర నియోజకవర్గ ఇంచార్జ్ , మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు జన్మదిన వేడుకలు ఆదివారం చింతకాని మండలంలో బారాస శ్రేణులు ఘనంగా నిర్వహించారు. నాగులవంచలో బారాస యువజన విభాగం ఆధ్వర్యంలో తలసెమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. గాంధీనగర్‌లో న్యాయవాది మర్రి ప్రకాష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు, సర్పంచులు చావలమడుగు వీరబాబు, కొండూరి పరిశుద్ధరావు , నాయకులు మంకెన రమేష్, గద్దం శ్రీను, పొనుగోటి రత్నాకర్, వంకాయలపాటి లచ్చయ్య, బండి రామారావు, పిన్నెల్లి శ్రీను, కోపూరి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ కార్మికురాలు లక్ష్మి మృతి



ప్రజాపక్షం/కల్లూరుः కల్లూరు లోని మునిసిపాలిటీ కార్మికురాలు ఖమ్మం పాటి లక్ష్మి (55) ఆదివారం మృతి చెందారు. ఆమె ఒంటరి మహిళ, ఆమె గతంలో పంచాయతీ కార్మికురాలుగా, ప్రస్తుతం మున్సిపాలిటీ కార్మికురాలిగా కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తుంది. ఆమె గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్మికులు సంతాపాన్ని సానుభూతిని నివాళు లర్పించారు. జిల్లా ఏఐటియుసి కార్యదర్శి వేము రాంబాబు, మున్సిపాలిటీ యూనియన్ మండల అధ్యక్షులు ఊడల కృష్ణమూర్తి కార్యదర్శి వజ్రేర్మియా కోశాధికారి ఖమ్మంపాటి ప్రకాష్, జవాన్లు జగదీష్ ,అర్జున్, అంజలి, కార్మికులు మరియమ్మ, కృష్ణవేణి, సావిత్రి , మంగమ్మ నల్ల బ్యాడ్జీలు ధరించి విధుల్లో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని పూర్తిస్థాయిలో ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

కండక్టర్‌పై దాడిని ఖండిస్తున్నాం..

ప్రజాపక్షం/మధిరः ఖమ్మం రీజియన్‌లోని మణుగూరు డిపో కండక్టర్ ప్రవీకపై విధి నిర్వహణలో జరిగిన దాడిని ఎంప్లాయిస్ యూనియన్ మధిర డిపో కమిటీ తీవ్రంగా ఖండించింది. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్టిసి యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చినప్పటి నుంచి విధి నిర్వహణలో ఉన్న కండక్టర్లు, డ్రైవర్లపై దాడులు పెరుగుతున్నాయని యూనియన్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయాణీకుల అసంతృప్తిని సిబ్బందిపై చూపించడం సరికాదని, కార్మికులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఆర్టిసి యాజమాన్యం, ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తిమ్మినేని రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణకుమారి, రాష్ట్ర సహాయ కార్యదర్శి రాంచందర్‌రావు, మధిర డిపో అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, డిపో కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా, నాయకులు వి.రామకృష్ణ, సత్యనారాయణ, హరికృష్ణ, శ్యామ్‌బాబు, షేక్ రహీం, షాకీర్, సాయికుమార్, సరస్వతి, నాగమల్లేశ్వరి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

బియ్యం కృత్రిమ కొరత..!

- అమాంతంగా పెరిగిపోతున్న ధరలు
- ఎలోనినో అంచనాల మాటున అక్రమం
- కల్లాల్లోనే పచ్చి ధాన్యాన్ని కొంటున్న వైనం
- వ్యాపారుల మాయాజాలం
- సామాన్యునిపై ధరల భారం



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : జిల్లాలో బియ్యం కృత్రిమ కొరత తారాస్థాయికి చేరుకుంటోంది. దీంతో బియ్యం ధరలు అమాంతంగా పెరిగిపోతున్నాయి. గత నెల్లో కిలో రూ.60 నుండి రూ.65 వరకు పలికిన సన్నబియ్యం రకం ఇప్పుడు ఏకంగా 80 నుండి 85 పలుకుతున్నాయి. ఇది సామాన్య, మధ్య తరగతి ప్రజలకు భారంగా మారుతోంది. ఒక ప్రక్క ఎలోనినో ప్రభావంతో పంటలపై తీవ్ర ప్రభావం చూపనుండటంతో ఈ కృత్రిమ కొరతకు మరింత రెక్కలొచ్చే ప్రమాదం పొంచి ఉంది.

అక్రమ నిల్వలు : ముందున్న ఎలోనినో కరువు కాలాన్ని దృష్టిలో పెట్టుకుని బియ్యం వ్యాపారులు ముందు చూపుతో వ్యవహరిస్తున్నారు. రైస్ మిల్లర్లు, బియ్యం వ్యాపారులు కుమ్మక్కై బియ్యం నిల్వలు పెద్ద ఎత్తున ఉంచుతున్నట్లు తెలుస్తోంది. గత ఖరీఫ్‌కు సంబంధించిన బియ్యం నిల్వలను దాచేసి కృత్రిమ కొరత సృష్టించి అధిక లాభాలు గడించేందుకు నిల్వలు ఉంచుకుంటున్నట్లు తెలుస్తోంది.

పచ్చి ధాన్యాన్నే కొనేస్తున్నారు : ధాన్యం కొతలు కొయ్యకంటే ముందే కంకికి ఉన్న సమయంలో వ్యాపారులు బేరాలు చేస్తున్నారు. రాబోయే కరువు కాలాన్నీ దృష్టిలో పెట్టుకుని ధాన్యంపు నిల్వలను చేసుకుంటే డబుల్ త్రిబుల్ ధరలకు విక్రయించేందుకు కక్కుర్తి పడుతున్నారు. గత రెండు సీజన్ల బియ్యం మార్కెట్లో ఉన్నప్పటికీ ధరల అమాంతంగా పెరిగిపోవడం వెనుక కారణం ఏంటనేది అధికారులు ఆలోచన చేయాలని ప్రజలు కోరుతున్నారు. అధికారుల అండదండలతోనే వ్యాపారులు పాపపు పనులకు ఒడిగడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరో ప్రక్క ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసున్న సన్నబియ్యాన్ని కొందరు తీసుకోకుండా రేషన్ షాపు డీలర్లకే కిలో రూ.10 చొప్పున విక్రయిస్తుండగా, ఆ రేషన్ డీలర్లు అదే బియ్యాన్ని బయట కిలో రూ.25 నుండి రూ.30కి అమ్ముతున్నట్లు తెలుస్తోంది. ఇలా తక్కువధరకు సేకరించిన బియాన్ని రైస్ మిల్లర్లు బియ్యం వ్యాపారులు పాలీష్ పట్టి తళతళా మెరిసిపోయేలా చేసి కిలో రూ.60కి అమ్మకాలు సాగిస్తున్నారు. ఇప్పుడు కృత్రిమ కొరత సృష్టించే అదే బియాన్ని కిలో రూ.80కి కూడా అమ్మకాలు సాగిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ కృత్రిమ కొరతపై దృష్టి సారించి అక్రమ నిల్వల నిగ్గు చేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తల్లాడలో ఓట్ల నమోదు ప్రక్రియ ముమ్మరం



ప్రజాపక్షం/ తల్లాడ : రానున్న పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల నేపథ్యంలో తల్లాడ మండలంలో ఓటర్ల నమోదు ప్రక్రియ ముమ్మరంగా సాగుతుంది. విద్యావంతులైన ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు ప్రధాన పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ముఖ్యంగా అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ పార్టీల మధ్య ఓటరు నమోదు విషయంలో హోరాహోరీ పోటీ నెలకొంది. మండల పరిధిలోని గ్రామాల్లో డిగ్రీ, పిజి పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులందరినీ గుర్తించి ఫారాలు నింపించే పనిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా పోటీపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ తమ ప్రభుత్వ పథకాలు, విద్య, నిరుద్యోగ అంశాలను ప్రస్తావిస్తూ ప్రచారం చేస్తుండగా క్షేత్రస్థాయిలో తమకున్న బలమైన క్యాడర్ నెట్‌వర్క్‌తో బిఆర్ఎస్ శ్రేణులు కూడా దీటుగా ఓటరు నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాయి. మరో వైపు జనసేన పార్టీ ఎటువంటి ఆర్భాటం లేకుండా క్షేత్రస్థాయిలో తన పనిని చేసుకుపోతుండటం గమనార్హం. నిరుద్యోగ యువత, విద్యావంతులైన వర్గాలను నేరుగా కలుస్తూ ఓటరు నమోదు ప్రక్రియను కొనసాగిస్తుంది. మండలంలో బిజెపితో పాటు వామపక్షాలు, ఇతర పార్టీల ఓటరు నమోదు ప్రక్రియ ఇంకా ఆశించినంత వేగం అందుకోలేదు. అర్హులైన అభ్యర్థులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా పార్టీలు చేస్తున్న కసరత్తు తల్లాడ మండలంలో ఎన్నికల వాతావరణాన్ని వేడెక్కిస్తుంది.

అయ్యప్పస్వాములకు స్టీల్ ప్లేట్ల వితరణ



ప్రజాపక్షం/ తల్లాడ : మండల పరిధిలోని మంగాపురం గ్రామంలో అయ్యప్ప మాలదీక్షలో ఉన్న స్వాములకు ఆదివారం విశ్వబ్రాహ్మణ జర్నలిస్టు అసోసియేషన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష నర్సింహాచారి స్టీల్ ప్లేట్లను వితరణ చేశారు. మంగాపురం అయ్యప్పస్వామి పీఠం గురుస్వామి చాపల వెంకటేశ్వర్లుకు నర్సింహాచారి ప్లేట్లను అందించారు. ఈ సందర్భంగా నర్సింహాచారి మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు 45 రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో కఠిన దీక్షలో ఉంటారన్నారు. ప్రసాదాలు, అన్నభిక్ష స్వీకరించే సమయంలో ప్లాస్టిక్ ప్లేట్లను ఉపయోగించడం వల్ల వారి ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉందన్నారు. స్వాముల ఆరోగ్య రక్షణను కాంక్షించి ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలనే సంకల్పంతో ఈ స్టీల్ ప్లేట్లను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప స్వాములు, భక్తులు, నర్సింహాచారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఏఐకెఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండలం కలకోడిమ గ్రామంలో తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరతూ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండలో జరిగే ఈ మహాసభలకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాది నేని రమేష్ మాట్లాడుతూ 1936లో స్థాపించబడిన అఖిల భారత రైతు సంఘం నాటి నుంచి నేటి వరకు రైతుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. రైతులు పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను బలహీనపరుస్తూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా రైతు వ్యతిరేక విధానాలను అమలు చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. ఈ మహాసభల్లో రైతాంగ సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకుని రాబోయే పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం డివిజన్ కమిటీ సభ్యులు సత్యనారాయణరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణయ్య, మోహన్‌రావు, రామలింగేశ్వరరావు, కృష్ణయ్య, జీవరత్నం, ఆదినారాయణ, నాగేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

బిజెపికు షాక్ ఇచ్చిన మండల ప్రధాన కార్యదర్శి కిరణ్



ప్రజాపక్షం/ తల్లాడ : కష్టపడి పనిచేసే కార్యకర్తలకు బిజెపిలో గుర్తింపు లేదని, పైరవీలకు చోటు లేని విధంగా ఎల్లప్పుడు ప్రజల్లో ఉండే పార్టీలో ఉండాలన్న కోరికతో బిజెపి నుండి రాజీనామా చేస్తున్నట్లు తల్లాడ మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్ అన్నారు. ప్రతి నిత్యం ప్రజల కోసం, కార్యకర్తల కోసం పనిచేసే వ్యక్తులకు తల్లాడ మండల బిజెపిలో ప్రాధాన్యతలేదని అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బిజెపి తల్లాడ మండల ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్న పెరిక కిరణ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయడం తల్లాడ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

వెంకట్రామిరెడ్డికి అభ్యుదయ రైతు అవార్డు



ప్రజాపక్షం/ ఖమ్మం : ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామానికి చెందిన కుడుముల వెంకట్రామిరెడ్డికి అభ్యుదయ రైతు అవార్డు దక్కింది. గోవాలో జరిగిన అంతర్జాతీయ రైతు సదస్సులో ఈ అవార్డు ప్రదానం చేశారు. దేశ విదేశాలకు చెందిన 450 మంది రైతులు, శాస్త్రవేత్తలు హాజరైన ఈ సదస్సులో రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకం, బయో ఫెర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ వినియోగంపై సదస్సు నిర్వహించారు. అనంతరం పలువురికి అభ్యుదయ రైతు అవార్డు ప్రదానం చేశారు. అవార్డు పొందిన వారిలో ఖమ్మంజిల్లాకు చెందిన నల్లమల వెంకటేశ్వరరావు, కుడుముల వెంట్రామిరెడ్డి, గొర్ల సత్యనారాయణరెడ్డి, సురేందర్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి ఈ సదస్సు రైతులకు ఎంతో ఉపయోగకరంగా సాగిందన్నారు. సత్యసాయి రైతు సేవా సంస్థలను నిర్వహిస్తున్న కుడుముల వెంకట్రామిరెడ్డి ప్రకృతి వ్యవసాయం గురించి సదస్సులో వివరించారు.

మంత్రి పొంగులేటికి కౌన్సిలర్ రంగారావు వినతి



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురం చెరువు ఆక్రమణలను తొలగించి, మున్సిపాలిటీతో పాటు ఖమ్మంరూరల్ మండల ప్రజల మంచినీటి అవసరాలను తీర్చే రక్షిత మంచినీటి పథకాన్ని పునరుద్ధరించాలని సిపిఐ 28వ వార్డు కౌన్సిలర్ దండి రంగారావు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. ఆదివారం ఏదులాపురంమున్సిపాలిటీ పర్యటనకు వచ్చిన మంత్రికి ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దండి రంగారావు మాట్లాడుతూ...సుమారు 100ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఏదులపాలాపురం ఈదుల చెరువు ఆక్రమణలకు గురికావడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయిందని పేర్కొన్నారు. ఫలితంగా మున్సిపాలిటీతో పాటు ఖమ్మంరూరల్ మండలంలోని పలు గ్రామాల ప్రజల తాగునీటి అవసరాల కోసం సుమారు రూ.10కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి పథకానికి అవసరమైన నీరు అందకపోవడంతో పథకం నిలిచిపోయిందని వివరించారు. చెరువు ఆక్రమణలను గుర్తించి తొలగించడంతో పాటు చెరువు నీటి నిల్వ సామర్థ్యాన్ని పునరుద్ధరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఎల్నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా చెరువును నీటితో నింపే అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. చెరువులో నీటి నిల్వలు పెరిగితే రక్షిత మంచినీటి పథకానికి నీరందించడంతో పాటు ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సమస్యను ప్రాధాన్యంగా తీసుకొని పరిష్కరించాలని మంత్రి పొంగులేటిని కోరినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తానని భరోసా ఇచ్చినట్లు కౌన్సిలర్ పేర్కొన్నారు.

ధన్యజీవి సాయిన్ని లక్ష్మయ్య



ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండలం గోపాలపేటలో ఇటీవల మృతిచెందిన సిపిఎం సానుభూతిపరుడు సాయిన్ని లక్ష్మయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి సిపిఎం మండల కమిటీ సభ్యులు ఆదివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ పుట్టిన ప్రతి మనిషి ఏదో ఒక రోజు మరణించక తప్పదని అయితే జీవించిన కాలంలో చేసిన పనులే మరణానంతరం వారి కీర్తిని నిలబెడతాయన్నారు. సమసమాజ స్థాపన కోసం, ఎర్రజెండా అభివృద్ధి కోసం నిరంతరం తన అభిమానాన్ని గుండెల్లో నింపుకున్న సాయిన్ని లక్ష్మయ్య తన అంతిమ యాత్రలో తన దేహంపై ఎర్రజెండాను కప్పించుకుని ధన్యజీవి అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నల్లమోతు మోహన్‌రావు, కృష్ణయ్య, నరేష్, వెంకటనర్సయ్య, లక్ష్మణరావు, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, శ్రీనివాసరావు, చావా శ్రీనివాసరావు, సత్యం పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన సంద్ర



ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో అనారోగ్య కారణంతో చనిపోయిన పలు కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ శాసన సభ్యులు సంద్ర వెంకట వీరయ్య పరామర్శించారు. నూతనకల్ గ్రామంలో అనారోగ్య కారణంతో చనిపోయిన తోట శ్రీనివాసరావు, షేక్ హుస్సేన్ కుటుంబాలను పరామర్శించిన సంద్ర వెంకటవీరయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, వెంకట్‌లాల్, మాజీ ఎంపిపి దోడ్డ శ్రీనివాసరావు, జివిఆర్, నూతనకల్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, నాయుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణ్‌రావు, వారు మెంబర్‌లు పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలిపిన వారిలో ఉన్నారు.

27న ఖోలో ఇండియా పోటీలకు ఎంపికలు

ప్రజాపక్షం/పాల్వంచ: హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి తెలంగాణ రాష్ట్ర ఖేలో ఇండియా క్రీడల పోటీలకు ఈ నెల 27వ, తేదీన ఉదయం 9 గంటలకు కిన్నెరసాని ప్రభుత్వ గిరిజన క్రీడా పాఠశాల మైదానంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా బాలబాలికల ఎంపికలు నిర్వహిస్తున్నామని ఎంపికల ఇంచార్జి సీనియర్ క్రీడాకారులు జి. సుధాకర్ ఆదివారం తెలిపారు.2009 జనవరి 1వ, తేదీన జన్మించిన వారు అర్హులని చెప్పారు. ఎంపికలకు హాజయ్యే క్రీడాకారులు జనన ధృవీకరణ, పదవ తరగతి మెమో, (పర్మినెంట్ ఎడ్యుకేషన్‌నంబర్)తో కూడిన పాఠశాల స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డుతో హాజరు కావాలని తెలిపారు. క్రీడాకారులు సకాలంలో హాజరై ఎంపికల ఇంచార్జిలు ఎస్. సుబ్రమహ్మణ్యం (పిడి) కొమరం వెంకటనారాయణ (ఏఎస్ఓ)లకు నివేదించాలని కోరారు.